రాగం : రంజని    తాళం :    గానం : బృందగానం
రచన : కలగ కృష్ణమోహన్    సంగీతం : కె. రామాచారి

# 55. అలలై సాగే

ప॥ అలలై సాగే రసమాధురిలో స్వరమై లోలో కదిలేవు
చిరుగాలి తరగవై తాకి ప్రతి క్షణము పలుకరించేవు ॥ అలలైసాగే ॥

చ॥1 లాలనలా ఆలాపనలా మరులూరించే ఆలోచనలా
ఊహలలో చెలరేగి ఏవో చిలిపి ఊసులాడేవు ॥ అలలైసాగే ॥

చ॥2 ఆమనిలా మధుయామినిలా ప్రణయ రాగ రసవాహినిలా
నా భావనలో చిగురించి నన్ను చిలిపి ఊసులాడేవు ॥ అలలైసాగే ॥

స్వరం. గరిసధసా రిగ - మదసరి గరిసద
దసగరి సదమద - సనిదమరిగసా ॥ అలలైసాగే ॥